విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 30, జూన్ 2025

సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలి..

- యాడికి కాలువకు వీకే ఆదినారాయణ రెడ్డి పేరు పెట్టాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర-యాడికి: కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, యాడికి కాలువకు వీకే ఆదినారాయణరెడ్డి నామకరణం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని వెంగమ నాయుడు కాలనీలో సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ అధ్యక్షతన యాడికి మండల 9వ మహాసభలను ప్రారంభించారు. ముందుగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో గాంధీ విగ్రహం వద్ద నుండి డప్పు కళాకారులతోసిపిఐనాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఎర్రజెండాలతో పాత పోలీస్ స్టేషన్, బుగ్గ రోడ్డు, భారీ ర్యాలీ నిర్వహించారు. సిపిఐ సీనియర్ నాయకులు ఎద్దుల సూర్యనారాయణరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్, సిపిఐ సీనియర్ నాయకులు వేములపాడు మాజీ సర్పంచ్ వి కె ప్రదీప్ రెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, తాడిపత్రి నియోజకవర్గ ఇంచార్జ్ రాజారెడ్డి, చేతివృత్తిదారుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు లింగమయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నప్ప యాదవ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రంగయ్య, ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఇమామ్, హాజరయ్యారు. ఈ సందర్భంగా సి. జాఫర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ లౌకిక ,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలపై ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం మత విద్వేషాలు రెచ్చగొడుతూ ఘర్షణ వాతావరణం సృష్టిస్తుందని అన్నారు. టిడిపి నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. యాడికి కాలువకు రాయల చెరువు, చెరువుకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేస్తే తాగునీరు, సాగునీరుతో మండల రైతులకు భూగర్భ జలాలు పెరిగి పాడి పంటలతో సస్యశ్యామలం అవుతాయన్నారు. పేదలకు పట్టణాలలో 2 సెంట్లు, గ్రామాలలో 3 సెంట్లు ఇంటి స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి 5 లక్షలు మంజూరు చేయాలని, నేతన్నలకు నేతన్న నేస్తం పథకం ద్వారా నిధులు విడుదల చేయాలని, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వీ.కే .ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ యాడికి కాలువ, పెండేకల్లు రిజర్వాయర్‌కు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి రైతన్నలను ఆదుకోవాలని అన్నారు. యాడికిలో ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ సీపీఐ పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తిచేసుకుని నిరుపేద బడుగు బలహీన వర్గాలు కార్మిక, ప్రజా పక్షన పోరాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నది అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ వర్షాలు కురవక నష్టపోతున్న రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకట రాముడు యాదవ్, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఓబిరెడ్డి, రైతు సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు శ్రీరాములు, తాడిపత్రి సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్, సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, జూటూరు బ్రదర్స్ బషీర్, అబ్దుల్ రజాక్, ఇస్మాయిల్, మహబూబ్ రబ్బాని, సర్దార్, ఫిరోజ్, సోహెల్, పప్పూరు సిపిఐ మండల కార్యదర్శి పురుషోత్తం గుత్తి సిపిఐ మండల కార్యదర్శి రాము మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు సిపిఐ సీనియర్ నాయకులు గరిడి శివన్న, పట్టణ కార్యదర్శి చిన్న కుల్లాయి రెడ్డి, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి బందారు రాఘవ పాల్గొన్నారు.

9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

-ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్

విశాలాంధ్ర-గుంతకల్లు : కేంద్రం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసి కార్మిక చట్టాలను కొనసాగించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా గుంతకల్ బీటీ పక్కీరప్ప భవన్‌లో ఏఐటీయూసీ మండల సమితి ఆధ్వర్యంలో విలేకర్లతో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి జూలై 9న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మె చేయనున్నామని, కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక హక్కులను పూర్తిగా హరించిందన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నా అమలు జరగడం లేదన్నారు, అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు, కేంద్రంలో 8వ రాష్ట్రంలో 12వ వేతన సంఘం ఏర్పాటు చేయాలన్నారు, కార్మిక చట్టాలను కొనసాగించి లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు, ప్రైవేటీకరణ విధానాలు నిలుపుదల చేసి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్నారు, సుప్రీం కోర్టు సూచన మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు, పర్మినెంట్ కార్మికులకు బకాయి ఉన్న డీఏలు, సరెండర్ లీవ్స్ ఎన్‌క్యాష్‌మెంట్లు వెంటనే ఇవ్వాలన్నారు, స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఆటో, హమాలీ, భవన, వీధి వ్యాపారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు, సమ్మెలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.మహేష్, ఏఐటీయూసీ మండల అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, ఈశ్వరయ్య, నాయకులు చితంబరి, గురుస్వామి, మునిస్వామి, సత్యా, ఎర్రిస్వామి పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలి

- సిపిఐ పుట్లూరు మండల కార్యదర్శి పెద్దయ్య

విశాలాంధ్ర-శింగనమల (పుట్లూరు): పుట్లూరు మండల కేంద్రంలో గ్రామ శాఖ సమావేశం శాఖ కార్యదర్శి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పుట్లూరుమండల కార్యదర్శి పెద్దయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు సూపర్ 6 హామీలు వెంటనే అమలు చేయాలని, బాబుఅధికారం లేనప్పుడు గత ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లు బోరుబావులకు బిగిస్తున్నప్పుడు వ్యతిరేకించిన చంద్రబాబు అధికారం వచ్చిన తర్వాత అదే స్మార్ట్ మీటర్లనుకూటమి ప్రభుత్వం బిగిస్తున్నదని,గతంలో స్మార్ట్ మీటర్లపై మాట్లాడిన మాటలకు కట్టుబడి వ్యాపార సముదాయాలకు బిగిస్తున్న స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. ఉపాధి హామీ కూలీలు పనులు చేసి నెలలు గడుస్తున్నా వేతనాలు ఇవ్వకపోవడం దారుణం. వర్షాలుకురువక రైతాంగం పనులు లేక సామాన్య ప్రజలంతా ఉపాధి హామీ పనులకు పోతున్నారని, ఉపాధి పనులు చేసి నెలలు గడుస్తున్నా వేతనాలు ఇవ్వకపోతే ఏమి తిని బతకాలని నిలదీశారు.ఉపాధి హామీ కూలీల వేతనాన్ని తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పుట్లూరు గ్రామ సిపిఐ పార్టీ నూతన శాఖను ఎన్నుకున్నారు. శాఖా కార్యదర్శిగా పెద్దరాజు, సహాయ కార్యదర్శిగా, ఎం, దావీద్, కమిటీ సభ్యులుగా ఏడుగురిని ఎన్నుకున్నారు. డిహెచ్పిఎస్ మండల కార్యదర్శి, పెద్దన్న, యేసోబ్, దేవరాజు,జి, లలితమ్మ, రమేష్, ప్రభాకర్, రమణ, శ్యామల కీర్తన, తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర-అనంతపురం: ఈనెల 30వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్‌కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం.ఏపీ.గోవ్.ఇన్ (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు.

మొహర్రంకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర-కణేకల్లు: మండలంలో మొహర్రం వేడుకలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ నాగమధు తెలిపారు. ఆదివారం మండలంలోని జక్కల వడికి, బెనకల్ తదితర గ్రామాల పీర్ల చావిడి కమిటీ సభ్యులతో మాట్లాడారు. పీర్ల ఊరేగింపులో కత్తులు పట్టుకోని రాజకీయ పార్టీల రంగులతో ఉన్న కర్రలు పట్టుకుని ఎగిరిన, తప్ప తాగి ఆడవారి మీద అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపైన కఠిన చర్యలు తీసుకోంటామని హెచ్చరించారు. ఎస్ఐ నాగమధు, ఏయస్ ఐ శంకర్ రెడ్డి, కానిస్టేబుల్ సూరి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడు మృతి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : డి.హీరేహల్ గ్రామానికి చెందిన షబ్బీర్(45) ఆదివారం మధ్యాహ్నం బళ్లారిలో చదువు తున్న తన కూతురుని చూసుకొని బైక్‌పై స్వగ్రామానికి ఉండగా డి.హీరేహాళ్ సమీపంలో అతను పెట్టుకున్న హెల్మెట్ కింద పడిపోవడంతో టూ వీలర్ వాహనదారుడు బ్రేక్ వేయగా వెనుక వస్తున్న టెంపో ట్రావెలర్ ఢీ కొట్టడంతో షబ్బీర్ ఎగిరి కింద పడి తీవ్ర రక్త గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. షబ్బీర్‌కు కూతురు ఇద్దరు కొడుకులు సంతానం., టెంపో ట్రావెలర్ మంత్రాలయం నుండి చిక్కమంగులూరుకు వెళుతూ ఉండగా ప్రమాదం జరిగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, TADIPATRI E.P.No-30/2024
O.S. No- 104/2023

BETWEEN : -

K.Mahananda Reddy, S/o. K.Narayana Reddy, aged 40 years, D.No-15/106, Gandhi nagar, 15th ward, Tadipatri town, Anantapuram District. .. Petitioner/D.Hr...

And

K.Naga Raju, S/o K.Sreeramulu, Age 38 years,D.No-10/95-A, Etigada palem,Tadipatri town, Anantapuramu District.

..Respondent/J.Dr

To,
K.Naga Raju, S/o K.Sreeramulu,D.No-10/95-A.Etigada palem,Tadipatri town, Anantapuramu District.,...

Notice to Respondent /J.Dr Under Order XXI Rule 54 of C.P.C

పై దావా లో Petitioner/D.Hr... తన EP మొత్తం రాబట్టుకొనుటకు మీ స్వాధీన హక్కు అనుభవంలో ఉన్న క్రింద కనపరిచిన షెడ్యూల్ దాఖలా అస్తిని జప్తు కోరి పై EP దాఖలు చేసి ఉన్నారు. సదరు EP మీ హాజరు నిమిత్తం 14-07-2025 నాడు గౌరవ కోర్ట వారు వాయిదా వేసినారు. సదరు EP లో మీకు ఏమైన అభ్యంతరాలు ఉండిన యెడల మీరు స్వయంగా గాని, వకీలు ద్వారాగాని పై కోర్టు వారి ఎదుట 14-07-2025 తేది నాడు ఉదయం 10:30 గంటలకు గౌరవ కోర్ట వారి ఎదుట హాజరు అయి మీ అభ్యంతరాలు తెలుపుకొనవచ్చును. అట్లు లేని యెడల సదరు EP మీ పరోక్షమందు తీర్మానం చేయబడును.

SCHEDULE

The house D.No.10/95 is situated in Sy.No-551-1 within R.D. of Ananthapuram, S.R.D of Tadipatri town and forming part of Tadpatri mandal and Tadipatri town municipal limits, 10th ward, Etigadda palem veedhi area...

Boundaries East : E.Nagaraju base mattam West: House of S.Ramasubbaiah North : Public Rasta South: Kaluva

Measurements : East to West: 24 feet or 7.32 meters North to South : 20 feet or 6.10 metersTotal 53.33 Sq. Yards Petitioner Value of the Property: Rs. 5,00,000/-

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

R.C. RAJANIKANTH REDDY,
ADVOCATE, TADIPATRI. Mobile No-7989610291

ఆదర్శప్రాయుడు కామ్రేడ్ లక్ష్మన్న

ప్రథమ వర్ధంతి సభలో వక్తల ప్రశంస

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి, పదవీ విరమణ తర్వాత కమ్యూనిస్టు భావజాలన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఉద్యమ స్ఫూర్తిని తీసుకొచ్చిన కామ్రేడ్ లక్ష్మన్న జీవితం నేటి తరానికి ఆదర్శమని పలువురు వక్తలు కొనియాడారు. కామ్రేడ్ లక్ష్మన్న ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం కుందుర్పి మండల కేంద్రంలో స్తూపావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య నాయకురాలు పి గిరిజ అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభ కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె.రామకృష్ణ, మాజీ మంత్రి సి డబ్ల్యు సి సభ్యుడు ఎన్ రఘువీరారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కాలంలో ఎస్టీయూ నాయకుడిగా ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపాలని గుర్తు చేశారు. పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన లక్ష్మన్న వామపక్ష భావజాలాన్ని అందిపుచ్చుకొని ఉపాధ్యాయ పదవి విరమణ అనంతరం రాజకీయాల్లోకి వచ్చి మండల ఉపాధ్యక్షుడిగా పనిచేశారన్నారు. వారి కుటుంబ సభ్యులు కూడా నిస్వార్థ సేవతో ముందుకు సాగుతున్నారని, పార్టీ వారికి ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. స్థూపావిష్కరణ కార్యక్రమానికి హాజరైన నాయకులంతా ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప, నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, మహిళా సమైక్య నాయకురాలు పద్మావతి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు, కర్ణాటక సిపిఐ నాయకులు శివ, రుద్రప్ప, కర్రెన్న, వీరదాసు నియోజకవర్గ సహాయ కార్యదర్శి వై గోపాల్, మండల కార్యదర్శి శివలింగప్ప, గిరిజమ్మ, బి కే గోపాల్, హరిదాసు, వేణుగోపాల్, మహాదేవ, తిరుపాల్, నాగరాజు నాయక్, మురళి, నాగరాజు, రాజు నాయక్ లక్ష్మన్న కుటుంబ సభ్యులు రాధాకృష్ణ, అరుణ, నాయకులు శామ్యూల్ , రామదాసు, సర్పంచ్ రామమూర్తి , కాంగ్రెస్ నాయకులు రాంభూపాల్, ఈరన్న, టిడిపి ధనుంజయ, రంగప్ప వైసిపి సత్తి స్వామి తదితరులు పాల్గొన్నారు.

రూ.50 వేల విరాళం... సిపిఐ రాష్ట్ర మహాసభల సందర్భంగా దివంగత నాయకులు కామ్రేడ్ లక్ష్మన్న కుమారుడు రాధాకృష్ణ పార్టీ కోసం 50 వేల రూపాయలు విరాళంగా అందించారు. నగదు మొత్తాన్ని రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణకు అందించారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-పామిడి: పామిడి వెంగమ నాయుడు కాలనీలో సిపిఐ పట్టణ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ కరవర్గ సభ్యుడు కే రహీం పిలుపునిచ్చారు. శాఖా మహాసభలలో భాగంగా ఆదివారం సాయంత్రం 5 గంటలకు సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, కల్లూరు చౌడప్ప, సిపిఐ మండల కార్యదర్శి నాగరాజు, అధ్యక్షతన శాఖ మహాసభ జరిగింది. 9 మందితో నూతన కమిటీ నిర్వహించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి లోకేష్, కోదండరామిరెడ్డి, సహాయక కార్యదర్శిగా అంజి, చిరంజీవిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో రెండు సెంటు రూరల్ ప్రాంతాల్లో 3 సెంట్లు స్థలాలు ఇవ్వాలి, తల్లికి వందనం పథకంలో ఎలాంటి సడలింపులు లేకుండా పేదలందరికీ తల్లికి వందనం పథ కం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయాలని కోరారు.

నీట్ ఆణిముత్యానికి ఘన సత్కారం



విశాలాంధ్ర-పామిడి: మండలంలోని కట్టకిందపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరమసాని రామాంజనేయులు రమాదేవి దంపతుల కూతురు హరిత జాతీయస్థాయిలో నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలలో 13067 మార్కులు సాధించి జాతీయస్థాయిలో గుర్తింపు పొందినందుకు మండలంలోని యాదవ ఉపాధ్యాయ బృందం తోపాటు యాదవ నాయకులు ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగభూషణం రాము రామాంజనే యులు చంద్రశేఖర్ నాయకులు పంజా కృష్ణారావు,సర్పంచ్ నారాయణస్వామి, హరి ప్రసాద్, ఓబులేసు, రంగస్వామి, సుధాకర్, ప్రతాప్, ఈశ్వరయ్య, పెద్దిరెడ్డి, నాగరాజు, రవి, వెంకటేష్, సుమో నారాయణస్వామి, అంజి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేకరణ సజావుగా జరుపుకోండి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: హిరేహల్ గ్రామ సమీపంలో ధనలక్ష్మి ఫ్యాక్టరీ నిర్మాణ కోసం గ్రామ ప్రజల నుండి ప్రజా సేకరణ మంగళవారం జరుగుతుందని.. ప్రజా సేకరణలో గ్రామస్తులు అభిప్రాయం తెలపాలని రాయదుర్గం రూరల్ సిఐ వెంకటరమణ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి కోరారు. మీకు ఏమైనా సమస్య ఉంటే అర్జీ రూపంలో ఇవ్వాలని, ఒకరినొకరు విమర్శించుకుంటూ గొడవకు పాల్పడవద్దని సీఐ కోరారు. అందుకు గ్రామ ప్రజలు ఏమి గొడవ లేకుండా ప్రజా సేకరణలో పాల్గొంటామని గ్రామ ప్రజలు తెలిపారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కృష్ణారెడ్డి రంగారెడ్డి రామాంజనేయులు కిషోర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సేల్స్ టాక్స్ అధికారుల తనిఖీ

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణ శివారు ప్రాంతంలోని ఎస్టేట్ సమీపంలో సిటీఓ గోపీచంద్ ఆధ్వర్యంలో ఆదివారం తనిఖీలు నిర్వహించారు. అగ్గిపెట్టెలు తీసుకువెళ్తున్న ఒక లారీని నిలిపివేసి రికార్డులను పరిశీలించారు. కొన్ని బిల్లలు తప్పుగా ఉండడంతో జరిమానా విధించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దిగుమతి ఎగుమతి సుంకాలలో వ్యాపారులు అవకతవకలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మకం సుంకాలు సక్రమంగా వసూలు చేయడంతో పాటు తప్పుడు సరుకు రవాణాను అరికట్టడానికి తమ సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉన్నారని ఆయన తెలిపారు.

తుంగభద్రకు పోటెత్తిన వరద...

67,473 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: జిల్లా ప్రజలకు హెచ్చెల్సీ (ఎగువ) కాలువ ద్వారా తాగు, సాగు నీరందించే కర్ణాటకలోని హెూస్పేట్ వద్ద నిర్మించిన తుంగభద్ర జలాశయానికి వరద నీరు పోటేత్తింది. ప్రస్తుతం జలాశయానికి 67,473 క్యూసెక్కుల ఇన్ఫ్లో నమోదు కాగా డ్యాంలో 67 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు తుంగభద్ర బోర్డు అధికారులు తెలిపారు. శివమొగ్గ, ఆగుంబే, శృంగేరి, చిక్కమంగళూరు, వరనాడు, తుంగభద్ర జలాశయం పరిసరాల్లో ఆశాజనకంగా వర్షాలు కురుస్తుండడంతో ఇన్ఫ్లో మరింత పెరుగుతున్నట్లు తుంగభద్ర బోర్డు అధికారులు వెల్లడించారు. రోజురోజుకు తుంగభద్ర జలాశయానికి వరద నీరు పోటేత్తుండడంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రసుత్తం తుంగభద్ర జలాశయంలో నీటి నిల్వ 1633 అడుగులకు గాను 1622.12 అడుగులకు చేరుకుంది. ఇన్లో 67,473 క్యూసెక్కులు కాగా అవుట్లో 202 క్యూసెక్కులుగా ఉంది. మొత్తం నీటి సామర్థ్యం 105.788 టీఎంసీలు కాగా ప్రస్తుతం 67 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గతేడాది ఇదే సమయానికి 1581.56 అడుగుల వద్ద 5.278 టీఎంసీల నీరు నిల్వతో 1819 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో 97 క్యూసెక్కుల అవుట్లో ఉండేదని బోర్డు అధికారులు తెలిపారు.

ఘనంగా 19వ గణాంక దినోత్సవం

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం సిపిఓ కార్యాలయంలో 19వ గణాంక దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. భారత గణాంకాల పితామహుడు, 1వ ప్రణాళికా సంఘం సభ్యుడు, భారత గణాంక సంస్థ వ్యవస్థాపకుడు పిసి.మహల్నొబిస్ జయంతి సందర్భంగా గణాంక దినోత్సవ వేడుకలను నిర్వహించగా, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సిపిఓ అశోక్ కుమార్, ఎస్ఓ మనోహర్, డిప్యూటీ ఎస్ఓలు సేనా నాయక్, పోతిరెడ్డి, తదితరులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఓ అశోక్‌కుమార్ మాట్లాడుతూ భారత గణాంక సంస్థ వ్యవస్థాపకుడు పిసి.మహల్నొబిస్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే పిఆర్‌సి ప్రకటించాలి

ఎస్‌టియు డిమాండు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: తక్షణమే పిఆర్‌సి ప్రకటించాలని ఎస్‌టియు డిమాండు చేశారు. ఆదివారం ఎస్ టి యు జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు, పెన్షనర్స్‌కు పిఆర్‌సిని ప్రకటించాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు ఎన్. రమణా రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఇప్పటికే ఆలస్యమైందని త్వరగా ప్రకటించి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. పెండింగు డీఏలను వెంటనే పరిపాలన పరంగా పూర్తి చేసి అమలు చేయాలని రమణారెడ్డి కోరారు. అదేవిధంగా బదిలీ అయిన ఉపాధ్యాయులకు పొజిషన్ ఐడిలు కేటాయించి జీతాలు ఆలస్యం చేయకుండా అవకాశం కల్పించాలని కోరారు.జూన్ నెలలో పదవీ విరమణ చేస్తున్న వారి స్థానం లో వర్క్ అడ్జస్ట్ మెంట్ క్రింద ఉపాధ్యాయులను నియమించాలన్నారు. ఉపాధ్యాయుల పక్షాన ఎస్‌టియు ఎల్లప్పుడూ వెన్నంటి ఉంటుందని త్వరలో తలపెట్టు పిఆర్‌సి ఉద్యమానికి సమైక్యంగా కలసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. రామాంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి కె చంద్రశేఖర్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి వి. రాజశేఖర్, ఉపాధ్యాయ వాణి కన్వీనర్ జి.కిషోర్ జిల్లా కార్యదర్శి జి.మల్లిఖార్జున, రామకృష్ణ,నరసింహ, రామాంజనేయులు పాల్గొన్నారు.

కేతిరెడ్డిని ఎందుకు రానివ్వడం లేదు..?

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని తాడిపత్రికి ఎందుకు రానివ్వడం లేదో పోలీసులు సరైన సమాధానం చెప్పాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి డిమాండు చేశారు. ఆదివారం పెద్దారెడ్డిని తాడిపత్రి నుంచి అనంతపురం తీసుకురావడంపై ఆయన తీవ్ర స్థాయిలో పోలీసుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఎవరికి దాష్టికం చేస్తున్నారో.. ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. పెద్దారెడ్డిని తాడిపత్రి నుంచి అధికారికంగా బహిష్కరించారా..కూటమి ప్రభుత్వం ఏర్పడి నప్పటి నుండి తాడిపత్రిలోకి ఎందుకు రానివ్వడం లేదన్నారు. పెద్దారెడ్డికి ఒక చట్టం.. జేసీ కుటుంబానికి ఇంకో చట్టం ఉందా అని నిలదీశారు. పెద్దారెడ్డి వచ్చేందుకు వీలులేదని ఏమైనా ఆర్డర్ కాపీ ఉందా.. ఉంటే చూపించాలని డిమాండు చేశారు. పోలీసులు ఇలానే వ్యవహరిస్తే.. వైసీపీ పార్టీ క్యాడర్ మొత్తం ఎస్పీ కార్యాలయం వద్దకు వచ్చి కూర్చుంటామని.. ఇదే మా హెచ్చరిక అని వెంకట్రామిరెడ్డి అన్నారు.

పేద ప్రజల సేవే తమ ధ్యేయం...

విశాలాంధ్ర-తాడిపత్రి: పేద ప్రజల సేవే తమ ధ్యేయమని రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడు కె.వి. కిషోర్ కుమార్ కార్యదర్శి వి. నవీన్ కుమార్ రోటరీ క్లబ్ మహిళ విభాగమైన ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు కె.ప్రశాంతి కార్యదర్శి ఎస్. రషీదా బేగం పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని పెద్ద బజార్, ఆంధ్ర బ్యాంకు ఎదురుగా ఉన్న ఆర్.వి. స్వామి కళ్యాణ మండపంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు పివి. సుబ్రహ్మణ్యం ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు కౌసర్ బేగం ఆధ్వర్యంలో రోటరీ, ఇన్నర్ వీల్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికల్లో రోటరీ క్లబ్ అధ్యక్షునిగా కె.వి. కిషోర్ కుమార్ కార్యదర్శిగా వి. నవీన్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే రోటరీ క్లబ్ మహిళల విభాగమైన ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలిగా కె. ప్రశాంతి కార్యదర్శిగా డాక్టర్ ఎస్. రషీదా బేగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేద ప్రజలను గుర్తించి ప్రస్తుతం చేస్తున్న సేవే కాకుండా రాబోవు రోజుల్లో పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించడానికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. అంతేకాకుండా తమపై నమ్మకం ఉంచి బాధ్యతాయుతమైన రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రోటరీ క్లబ్ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఇన్నర్ వీల్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేశారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 30, జూన్ 2025

అమడగూరు సీపీఐ మండల కార్యవర్గం ఏకగ్రీవ ఎంపిక

సత్యసాయి జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ సమక్షంలో సోమగట్టు లక్ష్మీపతి ఎన్నిక

విశాలాంధ్ర-అమడగూరు: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఆదివారం (సిపిఐ) భారత కమ్యూనిస్టు పార్టీ జెండా సత్యసాయి జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సిపిఐ మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ నూరేళ్ల చరితం త్యాగాల భరితమని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు పని చేయాలని హితవు పలికారు. రాష్ట్రంలో కోట్ల మీ ప్రభుత్వం ఎన్నికల హామీలను భాగంగా సూపర్ సిక్స్ బతకాలని ప్రవేశపెట్టిందని ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి ఏడాది కాలం పూర్తి అయినప్పటికీ సూపర్ సెక్స్ పథకాలు జాబ్ ఏం జరుగుతుందని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.వేమయ్య యాదవ్ సమక్షంలో నూతన మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా సోమగట్టి లక్ష్మీపతి, సహాయ కార్యదర్శి పకీరప్ప, రామాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన మండల కార్యదర్శి లక్ష్మీపతి మాట్లాడుతూ, సీపీఐ అమడగూరు మండల కమిటీ లో తనకు తనపై నమ్మకంతో మండల కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంతటి ముఖ్యమైన బాధ్యతలను మాకు అప్పగించి మాపై ఉంచిన నమ్మకానికి మేము పేద ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. జిల్లా, రాష్ట్ర, కేంద్ర నాయకుల పార్టీ సిద్ధాంతాల మార్గదర్శకత్వం, మద్దతు పార్టీని బలోపేతం చేస్తానన్నారు. పార్టీ ప్రతిష్టకు, ప్రజల సంక్షేమానికి జిల్లా కార్యదర్శి వేమయ్య చేస్తున్న నిరంతర కృషి మండల కమిటీకి ఎంతో స్ఫూర్తినిస్తుంది అని ఆయన అన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, మార్గదర్శకత్వంలో అమడగూరు మండలంలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయడానికి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడానికి కట్టుబడి ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు. పార్టీ ఆశయాలను, లక్ష్యాలను నెరవేర్చడానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి నళ్ళజోడు పవన్ కుమార్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కదిరప్ప, నారాయణస్వామి, శివన్న, గంగులమ్మ, అంజనప్ప, అనిల్, కిరణ్, నాగ మునెప్ప, గోవిందు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కండి

ఘనంగా సిపిఐ రెండో మండల మహాసభ

విశాలాంధ్ర-తనకల్లు : సీపీఐ శత వసంతాల ఉత్సవాల్లో భాగంగా మండల రెండవ మహాసభ ఆదివారం తనకల్లు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ హాజరయ్యారు. బస్టాండ్ కూడలిలో పార్టీ జెండాను ఎగరవేసిన అనంతరం పార్టీ శ్రేణులు పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప అనే పలు నినాదాలతో ర్యాలీ చేశారు. సిపిఐ మండల కన్వీనర్ రెడ్డప్ప అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ దేశంలో మతసత్వ రాజకీయం జరుగుతోందని పేదవాడి సమస్యలు అలాగే ఉన్నాయని నిరుద్యోగం, ఉపాధి, మార్గాలు కరువయ్యాయని ప్రభుత్వాలు వాటిపై దృష్టి సారించాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా అనేకమంది లబ్ధిదారులకు మొండిచేయి మిగిలిందని వాటిని పరిష్కరించేది ఎవరన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇస్తామన్న హామీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. తనకల్లు మండలంలో నిరుపేదల కోసం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పూరాటం నిర్వహించి పేదలు ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించుకోవడం జరిగిందని దానిని నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేస్తే సహించబోమన్నారు మండల పరిధిలోని బొంతలపల్లి గ్రామంలో దాదాపు నూరు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాల గురైతే రెవిన్యూ యంత్రాంగంతో పాటు ఇతర శాఖలు ఎలాంటి చర్యలు తీసుకున్నాయి తెలపాలన్నారు. పేదల పక్షాన ప్రజా వ్యతిరేక విధానాలపైన నిరంతరం పోరాటాలు సాగిస్తామన్నారు. సిపిఐ కదిరి నియోజకవర్గ కార్యదర్శి పవన్ మాట్లాడుతూ తనకల్లు నల్లచెరువు కదిరి ఆమడగురు ఒడిసి తదితర మండలాల ప్రజలు ఇక్కడ ఉపాధి లేక బెంగళూరు తదితర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని వారికి ఉపాధి కల్పించే బాధ్యతపై ప్రభుత్వాలు విఫలమయ్యాయి అన్నారు ఉత్తుత్తి వాగ్దానాలతో ప్రజలను మోసం చేసే ప్రభుత్వాలపై ప్రజలు తిరుగుబాటు చర్యలు చేపట్టాలన్నారు. పరిశ్రమల స్థాపనతో ఉపాధి కల్పించాలన్నారు. వ్యకాసం జిల్లా అధ్యక్షుడు కదిరప్ప మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తే తిరుగుబాటు తప్పదన్నారు ఇప్పటికే పలు మండలాల్లో పనులు చేయకుండా బిల్లులు చెల్లించే కార్యక్రమాలు జరుగుతున్నాయని వాటిని త్వరలోనే బట్ట బయలు చేసి సిపిఐ ఆధ్వర్యంలో సాధించుకున్న ఉపాధి హామీ చట్టానికి కొత్త రూపురేఖలు దిద్దుతామన్నారు. మహాసభను విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు నాయకులకు మండల కన్వీనర్ రెడ్డప్ప కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమం లో మండల రైతు సంఘం నాయకులు చౌడప్ప యాదవ్ ఇగ్బాల్ తలుపుల మండలం సిపిఐ కన్వీనర్, కదిరి పట్టణ సహాయ కార్యదర్శి మధు నాయక్ ఈశ్వరయ్య డి హెచ్ పిఎస్ నాయకులు గాండ్లపెంట సిపిఐ మండల కన్వీనర్ శ్రీరాములనాయుడు రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ కదిరి పట్టణ సహాయ కార్యదర్శి అసన్ రైతు సంఘం జిల్లా నాయకులు చంద్ర, సిపిఐ మండల పార్టీ మహిళా నాయకురాలు సుగుణమ్మ, నాగమని గీత అనసూయమ్మ బాలు రెడ్డెప్ప శ్రీనివాసులు వెంకటేష్ పాల్గొన్నారు.

వెలుగు నింపిన నేత్రదాత వెంకటేశ్...

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సిద్దయ్య గుట్టకు చెందిన చెక్క వెంకటేష్(62) గుండెపోటుతో మృతి చెందాడు. ఈ మేరకు విశ్వరూప సేవా సంఘం వ్యవస్థాపకులు కోళ్ల మొరం చంద్రశేఖర్ రెడ్డి, అధ్యక్షులు గాజుల సురేష్, సభ్యులు మృతుని కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించి వారి సహకారంతో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ డిప్యూటీ కుల్లాయప్ప, కంటి వైల్డ్ సెంటర్ టెక్నీషియన్ రాఘవేంద్ర.. వెంకటేష్ నేత్రాలను సేకరించారు. నేత్రదానానికి సహకరించిన భార్య నాగవేణి, కుమార్తెలు రజిత, పూజిత, అల్లుళ్ళు బాలాజీ, డెంగీ మోహన్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జూజారు రఘు, ఖమ్మం మాధవ ప్రభాకర్ రెడ్డి ఫణీంద్ర నాగ పాల్గొన్నారు.

అపూర్వ కలయిక ఆనందాల వేళ

విశాలాంధ్ర-ధర్మవరం: కొన్ని సంవత్సరాల కిందట చదువుకొని వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వారు ఒకచోట చేరి తమ జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు. పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ పిన్ను చెంద్రాయప్ప శ్రేష్ఠి (ఎస్పీసీఎస్ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల)లో 1997-2002 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమం ప్రస్తుత హెడ్మాస్టర్ పద్మావతి అధ్యక్షతన జరిగింది. పలువురు గురువులు మాట్లాడుతూ మా వద్ద విద్యను అభ్యసించి వివిధ హోదాలలో ఉన్న విద్యార్థుల కలయిక సమ్మేళనం అనేది మా జీవితంలో మరిచిపోని రోజు అని తెలిపారు. ఆ కాలంలో గురువుల వద్ద విద్యార్థులు చేసిన తీపి గుర్తులను గుర్తు తెచ్చుకొని తమ ఆనందాన్ని వేదిక ద్వారా పంచుకున్నారు. అలాగే పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయంగా ఒక కంప్యూటర్, బ్లూటూత్ స్పీకర్, మైకు అందజేశారు. మమ్ములను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన పాఠశాలకు, ఉపాధ్యాయులకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు అవుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు వందమంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా వేములపాటి జగదీశ్వరెడ్డి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-బత్తలపల్లి : మండల పరిధిలోని నలబోయినపల్లి గ్రామానికి చెందిన వేములపాటి జగదీశ్వర్ రెడ్డి తన పుట్టినరోజును పురస్కరించుకుని బత్తలపల్లిలోని రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్‌లో ఉన్న బుద్ధి మాంద్య, వికలాంగ, అనాథ పిల్లలతో కలిసి జరుపుకున్నారు. ఆ పిల్లలకు అన్నవితరణ చేశారు. జగదీశ్వర్ రెడ్డి పిల్లల మధ్య కేక్ కట్ చేసి, వారికి బిస్కెట్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం, ఆ పిల్లల భవిష్యత్ అవసరాల నిమిత్తం 25వేల చెక్కును అందజేశారు. పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి పురుషోత్తం చౌదరి, తాళ్లూరి సతీష్, అక్కిం ప్రతాప్, నెట్టెం అశోక్, బోయపాటి అప్ప స్వామి, చిన్న యాదవ్, జంపుల అన్వేష్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, వినయ్, రఫీ, సతీష్, రాఘవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అధ్యక్షులు బొగ్గు నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా రిలే నిరసనలో మాట్లాడుతూ కార్మికులకు రూ.26 వేల వేతనం ఇస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నీ కూడా వర్తింపజేయాలని తెలిపారు. జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పనిని బట్టి అలవెన్స్ వర్తింపజేయాలని, కార్మికుడు చనిపోతే 7 లక్షలు ఇవ్వాలని తెలిపారు. పదవీ విరమణ పొందిన తర్వాత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని తెలిపారు. 60 నుంచి 62 ఏళ్లకు ఉద్యోగ పరిమితి పెంచాలని, దహన సంస్కారాలకు 15 నుంచి 25 వేల రూపాయల వరకు పెంచాలన్నారు. జూలై 4న విజయవాడలో జరిగే బహిరంగ సభలో సమ్మెకు ఏ తేదీన పిలిస్తే ఆరోజు సమ్మెలోకి దిగుతామని తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి కాటమయ్య, కార్యదర్శి బాబు, చంద్రశేఖర్ రెడ్డి, దస్తగిరి, రాంప్రసాద్, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని నూతన ఆర్యవైశ్య సత్రం నందు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ గురు పూజోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా బీరే వంశీకృష్ణ, కరస్పాండెంట్ వంశీకృష్ణ నోబెల్ స్కూల్, ప్రధానవక్తగా కత్తి రామచంద్రారెడ్డి, విభాగ కార్యకారిణి సభ్యులు హాజరయ్యారు. అనంతరం కత్తి రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘంలో కాషాయ ధ్వజాన్ని గురువుగా స్వీకరించారని, వ్యక్తులను గౌరవించడం జరుగుతుంది పని తెలిపారు. సంఘం ప్రారంభించబడి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సామాజిక సమరసత, కుటుంబ ప్రభోధన్, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు, స్వదేశీ స్వావలంబన ఈ ఒక సమాజం సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ శింగనమల శివకిషోర్, వివేకానంద,జిల్లా సహ కార్య వాహ్ సీకే శరత్, ఉపాధ్యాయ ప్రముఖ్ అన్నం అరవింద్,పి. నరసింహ, రెడ్డప్ప పాల్గొన్నారు.

అరుణాచలం, గిరి ప్రదర్శనకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర-ధర్మవరం: జూలై 10వ తేదీ పౌర్ణమి సందర్భంగా అరుణాచలం, గిరి ప్రదర్శన, కాణిపాకం గోల్డెన్ టెంపుల్ దర్శనార్థం ధర్మవరం ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బస్సు జూలై 9వ తేదీ ఉదయం 6 గంటలకు బయలుదేరుతుందని, అందుకుగాను రాను పోను చార్జీలు రూ.1,400 ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా భక్తాతలు ఆన్లైన్లో గాని, బస్టాండ్ రిజర్వేషన్ కౌంటర్లో గాని తమ సీట్లను రిజర్వేషన్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9959225859 కు సంప్రదించాలని తెలిపారు.

శుద్ధినీటి సమస్యను తీర్చాలి..

మాజీ ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లిన డైరెక్టర్, సర్పంచ్

విశాలాంధ్ర - అగళి : అగళి,రామాపురం,ఆర్జిహళ్లి, హనుమనపల్లి తదితర గ్రామాల్లో కొన్నిరోజుల నుంచి శుద్ధి నీటి సమస్య తీవ్రంగా ఉందని సమస్యను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేసామి దృష్టికి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎం.శివరాములు సర్పంచ్ సన్నమ్మ రంగప్ప లు తీసుకెళ్లారు.వెంటనే గుండుమలతిప్పేస్వామి ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఈ కి ఫోన్ చేసి ఆగళి మండలంలో శుద్ధి నీటి సమస్య తీవ్రంగా ఉందని సమస్య ను పరిష్కరించాలని ఆదేశించగా రెండు బోర్ బావుల నుంచి నీళ్లు రావడం లేదని మరో బోర్ బావిలోకి మోటర్ ను అమర్చి నీటి సమస్య తీర్చుతామని తెలుపగా రెండు మూడు రోజుల్లో త్రాగునీటి సమస్య పరిస్కారమవుతుందని మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి తెలిపినట్లు డైరెక్టర్ శివరాములు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్జీ హళ్లి సర్పంచ్ సన్నమ్మ రంగప్ప, అకీమ్ సాబ్ తదితరులు ఉన్నారు.

లారీ ఢీకొని బేకరీ యజమాని మృతి

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని కెరేకెర పంచాయతీ కిరికిరా క్రాస్‌లో బేకరీ నిర్వహిస్తున్న సంతోష్(35) లారీ ఢీకొని మృతి చెందాడు. ఆదివారం ఉదయం 5 గంటలకు బేకరీ యజమాని సంతోష్ తుమకూరులో గల తమ దైవదర్శనానికి, ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. ఇతని తొడపై బలమైన దెబ్బ తగలగా, కొన ఊపిరితో ఉన్న ఇతన్ని తుంకూరు ప్రభుత్వ ఆసుపత్రికి గుర్తుతెలియని వ్యక్తులు తరలించారు. అక్కడ మృత్యువుతో పోరాడి మరణించాడు. తుముకూరు పోలీసులు పోస్టుమార్టం నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇతనికి భార్య కావ్య, కూతురు కుమారుడు ఉన్నారు. భర్త మరణించడంతో భార్య పిల్లల అనాథలయ్యారు. సంతోష్ మృతదేహాన్ని స్వగ్రామం హాసన్‌కు తీసుకెళ్లారు.

అవినీతిపై విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర-చిలమత్తూర్: మండలంలో అంతులేని అవినీతి తాండవం చేస్తోందని, విచారణ చేపట్టాల్సిందేనని, కూటమి ప్రభుత్వ తీరుతో కూలీలకు అన్యాయం జరుగుతోందని వైసీపీ పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడు కులశేఖర్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్ర రెడ్డి ఆదేశాల మేరకు, నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక సూచనలతో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఉపాధి హామీలో జరుగుతున్న అవినీతిపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేయించాలన్నారు. ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్. చట్టం మేరకు ఉపాధి హామీ పనులు గ్రామ పంచాయితీల ద్వారానే జరిపించాలనీ , కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. కూటమి ప్రభుత్వం తల్లికి వందనం లో కోర్రీలు పెట్టి సర్పంచులకు ఎగ్గొట్టిందని ఆ పథకాన్ని సర్పంచు లకు తక్షణమే వర్తింపచేయాలనీ డిమాండ్ చేశారు.కేంద్రం విడుదల చేసిన, 15వ ఫైనాన్స్ కమిషన్ విడుదల చేసిన నిధులు 1,150 కోట్లు స్థానిక సంస్థలకు తక్షణమే జమచేయాలని, బిల్లుల చెల్లింపుల్లో రాజకీయ జోక్యం లేకుండా చేయాలన్నారు.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 73, 74 సవరణల మేరకు సర్పంచులకు ఉన్న అధికారాలను అమలు చేయాలనీ తెలిపారు. జీఓ ఎం.ఎస్. నెం. 11 ని రద్దుపరిచి 1,350 మంది పంచాయతీ సెక్రటరీలకు పోస్టింగులు ఇచ్చి, 10 నెలలుగా పెండింగులో ఉన్న జీతాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు..కూటమి ప్రభుత్వ హామీ మేరకు, గ్రామాల్లో వసూలు చేస్తున్న ఇంటి పన్నులను స్థానిక సంస్థల ఖాతాల్లో జమచేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీలకు గౌరవ వేతనాలు వెంటనే పెంచి సముచిత గౌరవం ఇవ్వాలన్నారు.. తమ డిమాండ్ల నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు. సోమవారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్లకు ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాలకు విశేష స్పందన..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పుట్టపర్తి రోడ్, బాబా గుడి వద్ద గల స్పందన హాస్పిటల్లో ఆదివారం మూడు ఉచిత వైద్య శిబిరాలకు విశేష స్పందన రావడం పట్ల స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియాలు హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ ఆర్ లావణ్య సంతానం లేని దంపతులకు వివిధ వైద్య చికిత్సలతో పాటు, సంతానం కావడానికి తగిన సలహా సూచనలు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ శిబిరానికి 50 మంది దంపతులు పాల్గొన్నారని, గర్భకోశ వ్యాధుల వైద్య శిబిరంలో సంతాన సాఫల్యత, లాపారోస్కోపిక్ సర్జన్ డాక్టర్ వైస్ సోనియా గైనకాలజీ వారు గర్భవతులకు వైద్య చికిత్సలతో పాటు తీసుకోవలసిన జాగ్రత్తలను కూడా వివరించినట్లు చెప్పారు. సంతానం కలుగని దంపతులను పరీక్షించి అవసరమైన వారికి స్కానింగ్ నిర్వహించామని, గర్భకోస వ్యాధులు కలవారికి కూడా ఉచితంగా పరీక్షలు నిర్వహించామని తెలిపారు. తదుపరి ఉచిత ఊపిరితిత్తులు, ఛాతి జబ్బుల వైద్య శిబిరంలో డాక్టర్ పూర్ణచంద్ర 65 మంది రోగులకు వైద్య చికిత్సలతో పాటు ఆరోగ్య సూచనలు చేశారు. మూడు శిబిరాలకు 150 మంది వచ్చారని, మందులను కూడా ఉచితంగా అందజేసి. అవసరమైన వారికి వైద్య పరీక్షల్లో 50 శాతం రాయితీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజర్ బాబా ఫక్రుద్దీన్, దిల్దార్, సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీల్లో సచివాలయాల ఉద్యోగులకు న్యాం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 28వ తేదీన అనంతపురం జిల్లాలో వార్డు సచివాలయ ఉద్యోగులకు, గ్రామ సచివాలయ ఉద్యోగులకు బదిలీలకు సంబంధించిన ప్రక్రియలో తమకు అన్యాయం జరిగిందని వార్డు సచివాలయ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. అందులో స్వాప్ అనే ఆప్షన్ తప్పుగా వినియోగించడం జరిగిందని, దానివల్ల దాదాపు వందల సంఖ్యలో తర్వాత ర్యాంకుల్లో ఉన్న ఉద్యోగులు నష్టపోయారని తెలిపారు. దానికి సంబంధించి ఆర్డి ఎంఏ పూర్తిస్థాయిలో విచారణ జరిపి న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా (అనంతపురం జిల్లా శ్రీ సత్య సాయి జిల్లా) హెడ్ క్వార్టర్స్ విషయం, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ట్రాన్స్ఫర్ కు సంబంధించి ఒక్క అనంతపురం జిల్లాలోనే జరిగితే, మరి రాష్ట్ర వ్యాప్తంగా ఏవిధంగా జరిగాయో అర్థం అవుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు.అనేకమంది భార్యాభర్త ఇద్దరు 5 సంవత్సరాలు పూర్తి అయిన వాళ్లు కూడా స్వాప్ పాత స్టేషన్ ప్రాతిపదికన పెడుతున్నారు. జిఓ ప్రకారం 5 ఏళ్లు నిండిన స్టేషన్ ఆటోమేటిక్ గా ఖాళీగా పరిగణించబడుతుంది అని తెలిపారు. అంతవరకు చేసిన వారు ఏ విధమైన ప్రాధాన్యత క్యాటగిరిలో ఉన్నప్పటికీ పాత స్టేషన్ల వివరాలతో లబ్ధి పొందడానికి అవకాశం లేదు అని స్పష్టం చేశారు. ఇక్కడ భార్యా,భర్త ఇద్దరివి కూడా 5 ఏళ్లు నిండినట్లయితే స్వాప్ పెట్టే అవకాశం అసలే లేదు అని తెలిపారు. కానీ వీళ్ళు తెలివిగా ముందు కౌన్సిలింగ్ వెళ్లే వాళ్ళు ఇద్దరికీ ఐదేళ్లు పూర్తయ్యాయి అనే విషయాన్ని చెప్పకుండా దాచిపెట్టడం సరి అయిన పద్ధతి కాదు అని తెలిపారు. దీనివల్ల ఇతర సచివాలయ ఉద్యోగులు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుంది అని తెలిపారు. అయితే ప్రయారిటీ కేటగిరిలో ఉద్యోగులను బదిలీలు చేసే క్రమంలో వారు ఏ కేటగిరి లో బదిలీ అవుతున్నారు అన్నది స్పష్టంగా అందరికీ తెలియజేయాలి అని కోరారు.

సర్పంచులకు తల్లికి వందనం వర్తింపజేయాలి..

విశాలాంధ్ర-ధర్మవరం: సర్పంచులకు తల్లికి వందనం పథకాన్ని తక్షణమే వర్తింపజేయాలని వైసీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి అప్పిరెడ్డి సురేష్ రెడ్డి తెలిపారు. వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షులు వెన్నపూస రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 30వ తేదీన కలెక్టరేట్ ఆఫీసు నందు పంచాయతీ రాజ్ విభాగపు సమస్యల మీద వినతి పత్రం సమర్పిస్తామని, తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతిపై కేంద్ర ప్రభుత్వం వెంటనే విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులలో గ్రామ పంచాయితీల ద్వారానే జరిపించాలని, కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలని కోరారు. 15వ ఫైనాన్స్ కమిషన్ విడుదల చేసిన నిధులను 1,150 కోట్ల సొమ్మును స్థానిక సంస్థలకు తక్షణమే జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నింటిపై కలెక్టరేట్లో వినతిపత్రం సమర్పిస్తామని, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఎస్పీ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్న జమేదార్ మధుసూదన్

విశాలాంధ్ర-అమరాపురం: మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో జమేదారుగా విధులు నిర్వహిస్తున్న మధుసూదన్ ఎస్పీ రత్న చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. మండలంలో పలు కేసుల్లో నాన్ బెయిలబుల్ నిందితులను చాకచక్యంగా పట్టుకొని వారిని న్యాయస్థానం లో హాజరు పరిచినందున వీరి పనితీరును మెచ్చుకొని జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం నందు ప్రశంసపంత్రం అందుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

పాత్రికేయుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయుడు రంగనాథ్ మండలంలోని పాత్రికులందరికీ విందు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ ఐక్యమత్యంతో కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన కోరారు.మరియు యూనియన్ ఏర్పాటు ద్వారా మన అందరి సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చించుకుని సమస్యలు పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ ముందుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిబండ మండలంలోని పాత్రికేయులందరూ పాల్గొన్నారు.

వరకట్న వేధింపులతో మహిళ మృతి..

విశాలాంధ్ర-బుక్కపట్నం: వివాహమైన ఏడు నెలలకే అత్తింటి వారి వరకట్న వేధింపులతో మహిళ శ్రావణి(22) మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కృష్ణాపురం గ్రామానికి చెందిన నీలకంఠ చారి కి పామిడి గ్రామానికి చెందిన రామాచారి పుష్పావతి లా కుమార్తె శ్రావణి కి గత ఎనిమిది నెలల క్రితం వివాహమైంది. అప్పటినుంచి వరకట్న వేధింపుల కోసం వేధించేవాడని ఈ క్రమంలోనే శనివారం ఉదయం మహిళ మృతి చెందింది. మహిళ తల్లిదం డ్రులు తెలిపిన వివరాల తమ కూతురిని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిం చేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు డీఎస్పీ విజయ్ కుమార్, కొత్తచెరువు రూరల్ సీఐ సురేష్, గ్రామానికి వెళ్లి గ్రామంలో విచారణ చేపట్టారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై కృష్ణమూర్తి తెలిపారు.

ప్రాచీన ఆలయాల పరిరక్షిద్దాం..

విశాలాంధ్ర-గోరంట్ల: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాచీన ఆలయాలను పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ ఉద్యమస్ఫూర్తితో ముందుకు రావాలని ఆంధ్రప్రదేశ్ అధ్యయన కేంద్రం కార్యదర్శి ఓలేటి సత్యనారాయణ, ఉగాది పురస్కార గ్రహీత- చరిత్రకారుడు మైనాస్వామి పిలుపునిచ్చారు. జిల్లాలోని పలు ప్రాచీన ఆలయాలను, ధన దురాశపరుల విధ్వంసానికి గురైన గుడులను ఆదివారం పరిశీలించారు. అనంతరం గోరంట్ల మాధవ రాయల గుడిలో తమను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ భారతీయ వారసత్వ సంపదకు ప్రతీకగా నిలిచిన ప్రాచీన ఆలయాలను పరిరక్షించడం, పునర్ నిర్మించి పూర్వవైభవం తేవడం పౌరులందరి బాధ్యత అని అన్నారు. దేవాలయాల కట్టడాలు బాగుండి, విగ్రహాలు దొంగతనాలకు గురై పూజలు లేక వెలవెలబోతున్న మల్లెల మాధవ రాయ స్వామి సన్నిధి వంటి గుడులను గుర్తించి వాటి పరిరక్షణకు ఒక కార్యాచరణను రూపొందిస్తామని, దేవాలయాల పరిరక్షణ గురించి రాష్ట్ర ప్రభుత్వంతో కూడా చర్చిస్తామని పేర్కొన్నారు. వానవోలు రహదారిలో గల మల్లెల మాధవరాయల గుడి పక్కనే ఉన్న శివ సన్నిధిని పునర్నిర్మించడానికి కార్యాచరణ ప్రకటిస్తామని సత్యనారాయణ, మైనా స్వామి తెలియజేశారు. సాలువ నరసింహ రాయల శాసనం గురించి ఆసక్తిగా తెలుసుకొన్నారు. ఆర్ఎస్ఎస్ ప్రచారకులు శివగురు ప్రసాద్, హరినాథరెడ్డి,దేవీ స్వామి,వీరప్రసాద్ పాల్గొన్నారు.

పేదలకు కంటి వెలుగును ప్రసాదించడంలోనే సంతృప్తి

విశాలాంధ్ర-ధర్మవరం : పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడంలోనే నిజమైన సంతృప్తి ఉంది అని లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేణుగోపాలచార్యులు ఆకులేటి రమేష్ బాబు కోశాధికారి ఉలవల నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో (వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదురుగా) లయన్స్ క్లబ్ వారిచే ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రామకృష్ణ, సభ నిర్వహణగా లయన్స్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ నేటి ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు చెన్నంశెట్టి లక్ష్మీదేవి, చెన్నం శెట్టి నాగభూషణం జ్ఞాపకార్థం కుమారుడు చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. లయన్స్ క్లబ్ ఇప్పటివరకు వేల సంఖ్యలో కంటి ఆపరేషన్లతో పాటు, ఉచితంగా అద్దాలు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ధర్మవరంలో ఎర్రగుంటలో లయన్స్ కంటి ఆసుపత్రి కార్యాలయం ప్రతిరోజు వివిధ సేవా కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. ఈ శిబిరంలో 42 మంది కంటి రోగులు పాల్గొనగా 26 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక అయ్యారని తెలిపారు. కంటి టెక్నీషియన్ నాగేంద్ర ద్వారా కంటి వైద్య చికిత్స నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పళ్లెం వేణుగోపాల్, రాజగోపాల్ ,గోశే రాధాకృష్ణ, చందా నాగరాజు, ఆర్.జి. వెంకటేష్, ఉట్టి ప్రసాద్, రాజీవ్ నేత, గిరక ప్రియాంక, పుట్లూరు నరసింహులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 30, జూన్ 2025

మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టితో తీరనున్న తాగునీటి కష్టాలు

ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఎన్నో ఏళ్లుగా ఉరవకొండ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య తీర్చడంపై రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టి పెట్టారు. దీంతో అతి త్వరలో ఉరవకొండ పట్టణ ప్రజల తాగునీటి కష్టాలు తీరనున్నాయి. గతేడాది జూన్ నెలలో ఉరవకొండ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొంది.. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఉరవకొండ నియోజకవర్గ ప్రజల తాగునీటి కష్టాలు తీర్చడంపై దృష్టి సారించారు. ఉరవకొండ ప్రాంత ప్రజల తాగునీటి సమస్యపై పూర్తి స్పష్టత ఉన్న మంత్రి ఆర్.డబ్ల్యు.ఎస్, ఇతర శాఖల అధికారులతో వరుస సమీక్షలు నిర్వహించి సమస్య పరిష్కారానికి అవసరమైన నిధులు తీసుకురావడానికి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఉరవకొండ పట్టణ ప్రజల తాగునీటి సమస్యపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి జల్ జీవన్ మిషన్ పథకం కింద 21 కోట్ల రూపాయలను ఉరవకొండ తాగునీటి సమస్య తీర్చేందుకు మంత్రి మంజూరు చేయించారు. ఆ నిధులతో పీఏబీఆర్ డ్యాం నుంచి ఉరవకొండ పట్టణానికి తాగునీరు తీసుకువచ్చేందుకు వీలుగా ఉదిరిపికొండ నుంచి ఉరవకొండ పట్టణానికి తాగునీటి పైప్ లైన్ పనులు చేపట్టారు. ఇప్పటికే ఉదిరిపికొండ నుంచి ఉరవకొండ పట్టణానికి చేపట్టిన పైప్ లైన్ పనులు పూర్తి చేయడం జరిగింది. అలాగే ఉరవకొండ మండలం బూదిగవి, వెలిగొండ గ్రామాల వద్ద ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపట్టడం జరుగుతోండగా, వాటి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మిగిలిన చోట్ల సోమవారం నుంచి ఓవర్ హెడ్ ట్యాంక్ ల నిర్మాణం మొదలు పెట్టనున్నారు. వీటితోపాటు ఆయా పక్కన ఉన్న గ్రామాల్లో పలు స్ట్రక్చర్ లు, ఇతర పైప్ లైన్ పనులు కూడా పూర్తికావస్తున్నాయి. త్వరలోనే వాటి పనులు కూడా పూర్తి చేయనున్నారు. ఉరవకొండ పట్టణంలో కూడా ఇప్పటికే 400 కెహెచ్ కెపాసిటీ గల ట్యాంక్ నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. అతి త్వరలో ఉరవకొండ పట్టణానికి తాగునీరు అందించే కార్యక్రమాన్ని వేగవంతంగా చేపడుతున్నారు. నియోజకవర్గ ప్రజల తాగునీటి కష్టాలు తీర్చడంపై అనునిత్యం మానిటర్ చేస్తున్నారు. ఆర్.డబ్ల్యు.ఎస్, పబ్లిక్ హెల్త్, ఇతర శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ తాగునీటి పథకం పైపులైన్ పనులు శరవేగంగా జరిగేలా ఆదేశాలు ఇస్తూ పనులు పూర్తయ్యేలా మంత్రి దృష్టి సారించారు. క్షేత్రస్థాయిలో ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు కూడా మంత్రి ఆదేశానుసారం జల్ జీవన్ మిషన్ పనులు పూర్తి చేస్తున్నారు. దీంతో ఉరవకొండ ప్రజలకు తాగునీరు పూర్తిస్థాయిలో అందనుంది.

నరసాపురంలో తిష్టవేసిన అపరిశుభ్రత

- పారిశుద్ధ్యంలో రూ.లక్షల అవినీతి
- పట్టించుకోని ఉన్నత అధికారులు
- సీజనల్ వ్యాధుల పట్ల అధికారుల నిర్లక్ష్యం

విశాలాంధ్ర-గుంతకల్లు : మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో అధికారుల నిర్లక్ష్యంతో గ్రామంలో పారిశుద్ధ్యం తిష్ట వేసింది. ఈ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పారిశుద్ధ్యం నిర్వహించక పోవడంతో సిసి రోడ్లు పాచిపట్టి పోయాయి. గత ప్రభుత్వంలో పంచాయతీలో నిధులు లేని కారణంగా పారిశుద్ధ్య అభివృద్ధి పనులు పూర్తిగా కుంటుపడ్డాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీ అభివృద్ధికి పుష్కలంగా నిధులు ఉన్న అధికారుల నిర్లక్ష్యంతో అదే పరిస్థితి కొనసాగుతుంది. సైడ్ కాలువలో పూడిక తొలగించకపోగా కాలువలు దుర్వాసన వెదజల్లుతుంది. అధికారులు అక్కడ ఏమాత్రం పనులు చేయడం లేదు. కాలువలు నిండి ఇళ్ళ ముందర నీరు పారతు రోడ్డంతా పాచి పట్టి దుర్వాసన వెదజల్లుతున్న అక్కడ ఏమాత్రం అధికారులు పట్టించుకోలేదు కానీ గ్రీన్ అంబాసిటర్లు రోజు శుభ్రం చేస్తున్నట్లు ఫోటోలు అప్లోడ్ చేసి జీతాలు చెల్లిస్తున్నారు అంతేకాకుండా 24 -25,25-26 ఆర్థిక సంఘం నిధులను లక్షలాది రూపాయలు అవినీతి చోటు చేసుకున్న అధికారులు మిన్నకుండి పోతున్నారు. పారిశుద్ధ్యం పేరుతో క్లాప్ మిత్రులకు చెల్లించిన వేతనాలు కాకుండా పారిశుద్ధ్యం పేరుతో లక్ష రూపాయలు దొంగ పనులు చేసుకుని కాజేశారు. అందుకు గ్రామంలోని మురికి కాలవలు, ఇళ్ళ ముందర దుర్వాసన వెదజల్లుతున్న రోడ్లు నిదర్శనం. సంబంధించి అధికారులు స్పందించి పరిశుభ్రతకు సహకరించాలని ఆ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

నాడు నేడు పనుల్లో నాణ్యత లేక స్కూల్ రూముల మూత

గదులు చాలక ఇబ్బందుల్లో విద్యార్థులు
శింగనమల జిల్లా పరిషత్ హై స్కూల్ దుస్థితి

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ పాఠశాలలను పునరుద్ధరించాలని, ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు నేడు పనులు నాణ్యత లేకపోవడంతో శింగనమల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాదాపుగా రూములన్ని పై పెచ్చులు రాలుతున్నాయి,మా తలలమీద పై పెచ్చులు పడుతుంటే రూముల తలుపులు మూసేశారని, హైస్కూల్లో మాకు గదులు చాలక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు వాపోతున్నారు, ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు విద్యార్థుల బాధలు ఆలకించి స్కూల్ రూములను మరమ్మతులు చేసి విద్యార్థులకు అనుకూలంగా క్లాస్ రూంలు ఉండే విధంగా చూడాలని విద్యార్థులు కోరుతున్నారు.

రైల్వే ప్రయాణికులకు భోజనపు ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రైల్వే స్టేషన్లో పాడేరు నుంచి పుట్టపర్తిలో సేవ కోసం వెళుతున్న 35 మంది సేవాదళ్ సభ్యులకు పట్టణంలోని శ్రీ సత్య సాయి సేవ సమితి గాంధీనగర్ కన్వీనర్ నామా ప్రసాద్ ఆధ్వర్యంలో భోజనపు ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పుట్టపర్తికి వెళ్లే సేవాదళ్ సభ్యులుగాని, భక్తాదులు గాని అవసరమైన సమయానికి తమ సేవా సమితి తరపున ఉపహారం, అల్పాహారం, భోజనం లాంటి కార్యక్రమాలను చేపట్టడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలను దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నామని, అటువంటి దాతలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పుట్టపర్తి సత్యసాయి బాబా ఆశీస్సులతో మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

వీహెచ్‌పీ ఆధ్వర్యంలో అభ్యాసవర్గం

విశాలాంధ్ర-కణేకల్లు: అనంతపురం జిల్లా విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో గల కనేకల్ మండల శాఖ అధ్యక్షులకు కార్యదర్శులకు బజరంగ్దళ్ సంయోజకులకు కార్యకర్తలకు ఒక్కరోజు జిల్లా అభ్యాస వర్గం అనంతపురం టౌన్ అశోక్ నగర్‌లో గల సరస్వతి విద్యా మందిర్ నందు శిక్షణ వర్గ ఏర్పాటు చేశారు. కనేకల్ వీహెచ్‌పీ అధ్యక్షులు దోస్ రవిచంద్ర, కార్యకర్తలు కేపీవిజయకుమార్, వై.మల్లికార్జున పాల్గొన్నారు.

వైసీపీ పంచాయతీ రాజ్ విభాగం ఏర్పాటు

విశాలాంధ్ర-గుత్తి: వైసీపీ పంచాయతీ రాజ్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల వేదికలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం కలెక్టర్‌కు అందజేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ఆదివారం ఆర్ అండ్‌బి అతిథి గృహంలో పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సివి రంగారెడ్డి, గుంతకల్ నియోజకవర్గ అధ్యక్షుడు కే.తిక్కస్వామి ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. అనంతరం పంచాయతీరాజ్ విభాగం సంయుక్త కార్యదర్శి సివి రంగారెడ్డి,గుంతకల్ నియోజకవర్గం అధ్యక్షుడు కే తిక్క స్వామి మాట్లాడుతూ సోమవారం జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ప్రజా సమస్యల వేదిక లో జరగబోయే కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్సిపి శ్రేణులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్సార్సీపీ నాయకులు గురు ప్రసాద్ యాదవ్,గుత్తి పట్టణ పంచాయతీరాజ్ అధ్యక్షుడు రవికుమార్,సెక్రటరీ విజయ్ కుమార్ రెడ్డి, టౌన్ సెక్రెటరీ వై బ్రహ్మేంద్ర కుమార్, టౌన్ ప్రచార విభాగ అధ్యక్షుడు అబ్దుల్ రోఫ్, పల్లెటి మధుసూదన్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లికార్జున,జిల్లా యూత్ కార్యదర్శి కుమ్మెత రాజశేఖర్ రెడ్డి,పార్టీ కార్యకర్తలు సుధీర్ కుమార్ రెడ్డి,మురళి క్రాంతి,నాగరాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-అమరాపురం: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల దళితవాడలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మరియు రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సురేష్ రుద్రపోగు వారి ఆదేశాల మేరకు జులై 7 న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండావిష్కరణ కు మండల పరిధిలోని చిట్టనదుకు మరియు కాచికుంట గ్రామాలలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పలక ఆంజనేయులు తోటి నాయకులతో కలిసి స్థల పరిశీలన నిర్వహించారు. అలానే మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ శృతి వనం నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హాజరైన ముఖ్య అతిథులకు పూలమాలలు వేసి శాలువాత సత్కరించారు. అనంతరం గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు గంగాధర్, ఎంఈ ఎఫ్ కదిరి అధ్యక్షులు నాగరాజు, ఎమ్మార్పీఎస్ కదిరి నియోజకవర్గం అధ్యక్షులు విశ్వనాథ్, తాలూకా ప్రధాన కార్యదర్శి నాగరాజు, మండల ఉపాధ్యక్షులు శివరం మంజునాథ్, కార్యదర్శి మల్లేష్ వర్మ, సురేష్, నితిన్, బూతరాజు, శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మొహర్రం వేడుకలకు అనుమతి తప్పనిసరి..

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండలంలో మొహర్రం వేడుకలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ నబిరసూల్ తెలిపారు. ఆదివారం మం డలంలోని గౌనూరు, దర్గాహొన్నూరు. తర్కాపురం తదితర గ్రామాల పేర్ల చావిడి కమిటీ సభ్యులతో మాట్లాడారు. శాతిభద్రతలకు విఘాంత కలగకుండా ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. పేర్లు ఊరేగింపులో కత్తులు పట్టుకోని రాజకీయ పార్టీల రంగులతో ఉన్న కర్రలు పట్టుకోని ఎగిరితే చర్యలు తీసుకోంటామని చెప్పారు. సమస్యలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శీన, కమల్‌బాష పాల్గొన్నారు.

సర్పంచ్ కుమార్తెను ఆశీర్వదించిన వైసీపీ ఇన్‌చార్జి

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని చిగుతుర్పి సర్పంచ్ శివరుద్రమ్మ కుమార్తె నందిని సీమంత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మడకశిర వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ ఈరలక్కప్ప, మాజీ జెడ్పిటిసి జి.బి.శివకుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు హనుమంతరాయప్ప,అశోక్, పీ.జే.రంగనాథ్,గుడ్డదహళ్లి నాగరాజు,మాజీ డీలర్ నాగరాజు, రంగధామప్ప, యువ నాయకుడు నటరాజ్,జగదీష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల ఆయాల వేతనాలు పెంచాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ పాఠశాలల్లో ఆయాలుగా పనిచేస్తున్న వారికి వేతనాలు పెంచాలని సిఐటియు మండల కన్వీనర్ జేవి. రమణ తెలిపారు. ఆదివారం వారు ఆయాలతో సమావేశాన్ని నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు కేవలం 4 వేల రూపాయల వేతనమిస్తూ వారితో ప్రభుత్వం వ్యక్తి చాకిరీ చేయించుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కనీస వేతనం అమలు చేయకుండా వారి కుటుంబాలు అనేక రకాల ఇబ్బందులు పడటానికి ప్రభుత్వం ప్రత్యక్షంగా కారణమవుతున్నదని మండిపడ్డారు. కనీసం ఆయాలకు 10 వేలకు వేతనం పెంచుతూ ప్రతినెల 5వ తారీఖు వారి ఖాతాలోకి జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చౌడమ్మ, జయమ్మ, ముంతాజ్, భాగ్యమ్మ, గంగమ్మ, నాగలక్ష్మి, పర్వీన, నజమ్మ పాల్గొన్నారు.

టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శికి ఘన సన్మానం..

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆదివారం టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తల మారుతి ప్రసాద్ దంపతులను ఓసిసిఐ, సూర్యవంశం వడియ రాజులు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముందుగా టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తల మారుతి ప్రసాద్ దంపతులను ఓ సి సి ఐ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి.లక్ష్మీదేవమ్మ, రాష్ట్ర కమిటీ మెంబర్ డి.వరదరాజులు పూలహారం వేసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఓసిసిఐ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే లక్ష్మీదేవమ్మ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వడ్డే కులస్తులను గుర్తించి పదవి ఇచ్చిన ఏపీ సీఎం చంద్రబాబుకు, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తల మారుతి ప్రసాద్ మాట్లాడుతూ.. తనమీద నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన ఏపీ సీఎం చంద్రబాబుకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు,గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు, గుత్తి, పామిడి మండల ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, పట్టణ అధ్యక్షుడు ఎం కే చౌదరికు కృతజ్ఞతలు తెలిపారు. వడ్డే కులస్తుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో వడ్డే ఓసిసీఐ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డి.లక్ష్మీదేవమ్మ , రాష్ట్ర కమిటీ మెంబర్ డి.వరదరాజులు,సూర్యవంశం వడియ రాజులు సంఘం మండల అధ్యక్షులు చిరంజీవి, ఓసీసీఐ నాయకులు రామాంజనే యులు, నాగరాజు, వెంకటేశ్ పాల్గొన్నారు.

లోహిత ఫార్మసి కెమికల్ ఫ్యాక్టరీని, రద్దు చేయాలి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని ఓబులాపురం గ్రామం సమీపాన ఆదివారం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు తాయప గ్రామస్తులు మా ఏరియాలో లోహితా కెమికల్ ఫ్యాక్టరీ వద్దు అని నిరసన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఈ ఫ్యాక్టరీ కర్ణాటక ప్రాంతం బళ్ళారి ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్నాయి, అక్కడ ఉన్న ముంద్రిగి గ్రామ ప్రజలు ఈ ఫ్యాక్టరీ వలంల చర్మ రోగం, అస్తమా, క్యాన్సర్ రోగాలు వస్తాయని ఎక్కడికైనా తరలించాలని అధికారుల పైన ఫ్యాక్టరీల యాజమాన్యంపై ప్రస్తుతం అక్కడున్న కెమికల్ ఫ్యాక్టరీలను ఓబులాపురం గ్రామ చుట్టుపక్కల నెలకొల్పాలని ఆ యొక్క ఫ్యాక్టరీల యజమానుల ఆలోచన, దీనిని ఓబులాపురం గ్రామ ప్రజలు తీర్వ వ్యతిరేకంగా ఖండిస్తున్నారు. ఈ కెమికల్ ఫ్యాక్టరీ వలన గ్యాస్ బయటకు రావడం వలన చిన్నారులకు ప్రజలకు అనేక వ్యాధులు రావడం జరుగుతుంది ఉదాహరణకు చర్మ రోగం, క్యాన్సర్, అస్తమా, మరియు అనేక రోగాల బారిన పడతామని ప్రజలు దీనిని తీరువంగా వ్యతిరేకించడం జరుగుతుంది, ఇంతే కాక పసు ప్రాణులకు, రైతులకు మూగ జంతువులకు దీని నుండి చాలా హానికరమని ఓబులాపురం గ్రామ ప్రజలు కలిసి లోహిత ఫార్మా ఫ్యాక్టరీ దగ్గర ఆందోళన చేపట్టారు. ఉన్నత అధికారులు సందర్శించి తగు చర్యలు తీసుకుని రక్షించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని గుడిసెలపల్లి గ్రామానికి చెందిన మార్కెట్ యార్డ్ చైర్మన్ టిడిపి సీనియర్ నాయకుడు హనుమంత రెడ్డి ఆదివారం జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య స్టేట్ డైరెక్టర్ నాగలి రాజు మోహన్ రెడ్డి దొడగట్ట రామాంజనేయ లు అంగడి రాజశేఖర పులకుర్తి ప్రకాష్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రేరణాదాయకంగా ప్రధాని మన్ కి బాత్

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని మోడల్ కాలనీలో గల బిజెపి పార్టీ సీనియర్ నాయకులు శంకర్ ఆహ్వానం మేరకు బిజెపి పార్టీ నాయకులు ఆదివారం ప్రేరణదాయకంగా ప్రధాని నరేంద్ర మోదీ యొక్క ప్రసంగంలో మాట్లాడుతూ, ఇటీవల విజయవంతమైన 11 అంతర్జాతీయ యోగ దినోత్సవంలో పాల్గొన్న, లక్షలాదిమందితోపాటు 2000 మంది గిరిజన విద్యార్థులు, 108 సూర్యనమస్కారాలు, అలాగే తెలంగాణాలో 3500 దివ్యంగుల యోగ ప్రదర్శనలో, దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలలో అలాగే విశ్వవ్యాప్తంగా పలు దేశాలకీ సంబందించిన విశేషాలను తెలిపారు. జులై 3 తేదీన ప్రారంభమయ్యే అమరనాథ్ యాత్ర సుఖవంతముగా జరగాలని, ప్రస్తుతం ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ట్రాకోమా అను కంటికి సంబందించిన వ్యాధి పూర్తిగా దేశంలో నిర్మూలింపబడిందని, ఈ ఘనత సాధనకు సహకరించిన దేశ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో 64% మంది అంటే 95 కోట్లమందికి ప్రభుత్వంద్వారా ఏదేని సంక్షేమ ఫలాలు అందుకొంటున్నారని, ఇది 2015 పూర్వం కేవలం 25 కోట్లమందికి మాత్రమే అందేదని ఈ సందర్భంగా తెలిపారు.

దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ఎమర్జెన్సీ విధించి ప్రశ్నించిన వారిని ఒక లక్షమందిని పైగా చెరసాలపాలు చేసిన ఇందిరాగాంధీ చీకటి రోజులకు 50 సంవత్సరాలు అయిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. రెండు సంవత్సరాల నియంతలపాలన ప్రజాస్వామ్యం ముందు తలవంచక తప్పలేదని, భిన్నత్వంలో ఏకత్వం మన దేశం యొక్క గొప్పతనమంటూ వివిధ ప్రాంతాలలో పలువురు సాధించిన విజయాలను ప్రస్తావించారు. అంతర్జాతీయ స్పేస్ స్టేషన్ లో పరిశోధన నిమిత్తం వున్న శుభాంషు శుక్ల గారితో నిన్నటి రోజున మాట్లాడిన విషయం ప్రస్తావిస్తూ చివరగా, జులై 1 తేదీన జరుపుకొనే డాక్టర్స్ డే, చార్టెడ్ అకౌంటెంట్స్ డే సందర్భంగా ముందస్తు శుభాకాంక్షలు తెలియచేస్తూ ముగించారు. అనంతరామ్ ఇటీవల హిందూపురం మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా నియమితులైన సరస్వతి శంకర్ ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు తిరుపతి జిల్లా ఇంచార్జ్ పి డి. పార్థసారథి, అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ కుమార్, స్టేట్ కౌన్సిల్ మెంబెర్ టీకే. బాబు, కోదండపాణి, గోవిందరాజులు, ముదిరెడ్డిపల్లి మోహన్, శ్రీనివాసులు, సునీల్, వెంకటరామిరెడ్డి, సడ్లపల్లి కిష్టప్ప, బద్రి, లక్ష్మీనారాయణ, అశోక్ కుమార్, జస్వంత్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం ..

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని వివిధ వార్డులలో ఖాళీగా వున్న ఆశా కార్యకర్తల పోస్టులకు అర్హత కలిగిన మహిళా అభ్యర్థులనుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా స్థానిక జిల్లా అస్పత్రిలోని పిపియూనిట్ వైద్యాధికారి డాక్టర్ కె సి కె. నాయక్ తెలియజేశారు. స్థానిక లక్ష్మీపురం యూ పి హెచ్ సి పరిధిలోని 4 వవార్డు రెండవ ఆర్టీసీ కాలని, శ్రీనివాసనగర్ యూ పి హెచ్ సి పరిధిలోని 32వ వార్డు అహమద్ నగర్, ఇందిరానగర్ యూ పి హెచ్ సి పరిధిలోని 14వ వార్డు సూగురు సచివాలయాలయం పరిధిలో మొత్తం మూడు ఖాళీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలియజేశారు. దరఖాస్తు ఫారములు 30-6-2025 తేదీనుండి 04-07-2025 వ తేదీ సాయంత్రము అయిదు గంటల లోపున సంభంధిత యుపీహెచ్సీ కార్యాలయమునకు చేర్చవలెనన్నారు. దరఖాస్తుదారులు పదవ తరగతిలో ఉత్తీర్ణులై, వివాహితులై ఉండాలి. దరఖాస్తుదారులు తప్పనిసరిగా స్థానిక వార్డు పరిధిలో నివసిస్తూ, 25 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలు వయసుగలిగి ఉండాలి. వితంతువులు, విడాకులు పొందిన, భర్త నుండి విడిపోయిన లేదా నిరాశ్రయరాలైన మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు.. తెలుగు బాగా చదవటం, రాయటం తప్పనిసరిగా వచ్చివుండాలన్నారు.

ఆరోగ్యం, సంక్షేమం, పారిశుద్యం, గర్భిణీస్త్రీల ఆరోగ్యం లాంటి సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని, చక్కగా ఇతరులకు వివరించే తత్వం, నాయకత్వ లక్షణాలు సమస్యల పరిష్కారానికి తగిన చొరవ, సానుకూల దృక్పతం కలిగివుండాలి. తహసీల్దారుచే జారీచేయబడిన నివాస ధ్రువీకరణ పత్రము, రేషన్ కార్డు /ఓటర్ కార్డు /ఆధార్ కార్డు/ బ్యాంకు పాస్ పుస్తకం, పదవతరగతి సర్టిఫికెట్ కాపీ, వైవాహిక స్థితి, వితంతువు/ విడాకులు పొందిన / భర్తనుండి విడిపోయిన/ నిరాశ్రాయురాలైతే వ్యవహీకస్థితికి సంభందించి స్వంత డిక్లరేషన్ తదితర వివరములు సమర్పించవలెను. ఇతర వివరాములకు సంభంధిత ఆరోగ్య కేంద్రములలో సంప్రదించాలని కోరారు.

తక్షణమే పిఆర్‌సి ప్రకటించాలి

ఎస్‌టియు డిమాండు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: తక్షణమే పిఆర్‌సి ప్రకటించాలని ఎస్‌టియు డిమాండు చేశారు. ఆదివారం ఎస్ టి యు జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు, పెన్షనర్స్‌కు పిఆర్‌సిని ప్రకటించాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు ఎన్. రమణా రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఇప్పటికే ఆలస్యమైందని త్వరగా ప్రకటించి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. పెండింగు డీఏలను వెంటనే పరిపాలన పరంగా పూర్తి చేసి అమలు చేయాలని రమణారెడ్డి కోరారు. అదేవిధంగా బదిలీ అయిన ఉపాధ్యాయు లకు పొజిషన్ ఐడిలు కేటాయించి జీతాలు ఆలస్యం చేయకుండా అవకాశం కల్పించాలని కోరారు.జూన్ నెలలో పదవీ విరమణ చేస్తున్న వారి స్థానం లో వర్క్ అడ్జస్ట్ మెంట్ క్రింద ఉపాధ్యాయులను నియమించాలన్నారు. ఉపాధ్యాయుల పక్షాన ఎస్‌టియు ఎల్లప్పుడూ వెన్నంటి ఉంటుందని త్వరలో తలపెట్టు పిఆర్‌సి ఉద్యమానికి సమైక్యంగా కలసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రామాంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి కె చంద్రశేఖర్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి వి. రాజశేఖర్, ఉపాధ్యాయ వాణి కన్వీనర్ జి.కిషోర్ జిల్లా కార్యదర్శి జి.మల్లిఖార్జున, రామకృష్ణ,నరసింహ, రామాంజనేయులు పాల్గొన్నారు.

కేతిరెడ్డిని ఎందుకు రానివ్వడం లేదు..?

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని తాడిపత్రికి ఎందుకు రానివ్వడం లేదో పోలీసులు సరైన సమాధానం చెప్పాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి డిమాండు చేశారు. ఆదివారం పెద్దారెడ్డిని తాడిపత్రి నుంచి అనంతపురం తీసుకురావడంపై ఆయన తీవ్ర స్థాయిలో పోలీసుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఎవరికి దాష్టికం చేస్తున్నారో.. ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. పెద్దారెడ్డిని తాడిపత్రి నుంచి అధికారికంగా బహిష్కరించారా..కూటమి ప్రభుత్వం ఏర్పడి నప్పటి నుండి తాడిపత్రిలోకి ఎందుకు రానివ్వడం లేదన్నారు. పెద్దారెడ్డికి ఒక చట్టం.. జేసీ కుటుంబానికి ఇంకో చట్టం ఉందా అని నిలదీశారు. పెద్దారెడ్డి వచ్చేందుకు వీలులేదని ఏమైనా ఆర్డర్ కాపీ ఉందా.. ఉంటే చూపించాలని డిమాండు చేశారు. పోలీసులు ఇలానే వ్యవహరిస్తే.. వైసీపీ పార్టీ క్యాడర్ మొత్తం ఎస్పీ కార్యాలయం వద్దకు వచ్చి కూర్చుంటామని.. ఇదే మా హెచ్చరిక అని వెంకట్రామిరెడ్డి అన్నారు.

పేద ప్రజల సేవే మా ధ్యేయం...

విశాలాంధ్ర-తాడిపత్రి: పేద ప్రజల సేవే మా ధ్యేయమని రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడు కె.వి. కిషోర్ కుమార్ కార్యదర్శి వి. నవీన్ కుమార్ రోటరీ క్లబ్ మహిళ విభాగమైన ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు కె.ప్రశాంతి కార్యదర్శి ఎస్. రషీదా బేగం పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని పెద్ద బజార్, ఆంధ్ర బ్యాంకు ఎదురుగా ఉన్న ఆర్.వి. స్వామి కళ్యాణ మండపంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు పివి. సుబ్రహ్మణ్యం ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు కౌసర్ బేగం ఆధ్వర్యంలో రోటరీ, ఇన్నర్ వీల్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికల్లో రోటరీ క్లబ్ అధ్యక్షునిగా కె.వి. కిషోర్ కుమార్ కార్యదర్శిగా వి. నవీన్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే రోటరీ క్లబ్ మహిళల విభాగమైన ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలిగా కె. ప్రశాంతి కార్యదర్శిగా డాక్టర్ ఎస్. రషీదా బేగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేద ప్రజలను గుర్తించి ప్రస్తుతం చేస్తున్న సేవే కాకుండా రాబోవు రోజుల్లో పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించడానికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. అంతేకాకుండా తమపై నమ్మకం ఉంచి బాధ్యతాయుతమైన రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రోటరీ క్లబ్ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఇన్నర్ వీల్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేశారు.